


పట్టాభిరామయ్య. నిద్రలేచి, కళ్లు తుడుచుకొని లేచి కూర్చొని కిటికీలోనుండా తూర్పువైపుచూచి వులిక్కిపడ్డాడు. తనకళ్ళను తానే నమ్మలేకపోయాడు. మరోమారు కళ్ళు నులుముకొని చూచాడు. నిజమే. సందేహం లేదు. ఆచెట్టు.... ఆ రావివృక్షంపడిపోయింది. ఏదో పోగొట్టుకొన్న వాడిలా నట్టనడియేట్లోషట్టి (అదోవిధమైనచోటు) మునిగిపోతున్నప్పటి ప్రయాణికుడిలా, పక్కింటివైపు పరుగెత్తాడు.

తూర్పున సూర్యుడు వుదయించటానికి సన్నాహమవుతున్నాడు. పిట్టలు తిండికోసం యేవైపుకు పోవాలా అని ఆలోచిస్తున్నాయి. ఆరాత్రి కురిసిన వర్షానికి నేలంతా తడిసింది. చెట్లన్నీ స్నానంచేసి పచ్చగా మెరిసిపోతున్నయి– ఆ లేలేత సూర్యకిరణాల కాంతిలో.

పట్టాభిరామయ్య పక్కింటి వాళ్ళ గేటుతీసుకొని లోపలికెళ్ళేడు. మొదలంటా నరికినట్లు పడిపోయివున్న ఆ చెట్టును చూడగానే బావురుమని ఏడ్పువచ్చిందాయనకు. ఆయన మొదలు నరికిన వృక్షమే అయ్యాడు.

రేడియో వాళ్ళతోపాటు, యిళ్ళల్లో వాళ్ళుకూడా అప్పుడే బద్ధకంగా లేస్తున్నట్లుంది. పడిపోయినచెట్టును, పక్కన కన్నీళ్ళతో నిల్చొనివున్న పట్టాభిరామయ్యనుచూచి వాకొక్కరే చేరసాగేరక్కడికి.

చెట్టు యెలా పడిపోయిందన్న చర్చలు జరిగేయి కాస్సేపు. రాత్రి వర్షానికే పడిందని నిర్ణయించారు చిట్టచివరికి. కానీ పట్టాభిరామయ్యకు మాత్రమే నిజం తెల్సు– రాత్రివానకు పడలేదని, వృద్ధాప్యంవచ్చి వొరిగిపోయిందనీ!

"మేమే కొట్టించేద్దామనుకొన్నామండీ. యింతలో అదే పడిపోయింది" అంటున్నదాయింటి యజమాని.

"పోనీలెండి. ఆఖర్చు, శ్రమా తప్పినట్లు–" ఆర్థికవేత్తలా నవ్వేడా అన్న వ్యక్తి.

వారి కృతఘ్నతకు మనసులోనే జాలిపడ్డాడు పట్టాభిరామయ్య. బ్రతికివున్నంతకాలం నీడనిచ్చిందాచెట్టు. చనిపోతూకూడా శ్రమకలిగించలేదెవరికీ అంతా నిద్రిస్తున్నవేళ తనువు చాలించింది.

కాయా పండూ యివ్వని ఆచెట్టు మనుష్యుల కెంతభారమో వివరిస్తున్నాడా యింటి యజమాని. పట్టాభిరామయ్య ఆమాటలు వినలేకపోయాడు. మొదలు విరిగిన చోట చెట్టుకు నమస్కరించి, ప్రక్కనేవున్న వేపచెట్టువైపు చూచాడు దీనంగా. రాత్రి వర్షపుచుక్కలు గాలికి క్రిందికి రాలేయి వేపచెట్టునుంచి. భార్య చావుకు భర్త కన్నీళ్ళు రాల్చినట్లు

తోచింది పట్టాభిరామయ్యకు.

మొహాన్ని చేతుల్లో దాచుకుని ఇంటి మొహం పట్టేడాయన.

.... .... .... .... ....

.... .... .... .... ....

పట్టాభిరామయ్య స్నానంచేసి గది లోకొచ్చి. కిటికీలోగుండా చెట్టువైపు చూచాడు.

అప్పటి కప్పుడే ప్రొద్దు బారెడుపైకి పోయింది. పడిపోయిన చెట్టుకొమ్మలను కొట్టివేయటానికి సిద్ధమవుతున్నారు కొందరు.

అయిపోయింది. అదే చివరిచూపు విస్తరించిన బాహువులతో, గలగల లాడుతూ తలలూపే ఆ మహావృక్షాన్ని యికతను చూడలేదు.

కళ్ళుమూసుకొని, కిటికీతలుపులు బిగించేసి పడకకుర్చీలో కూలిపోయాడు పట్టాభిరామయ్య- ఏనాడో చదివిన భగవద్గీతలోని శ్లోకం ఆయన మనసులో మెదిలింది.

"ఊర్ధ్వమూల మధశ్శాఖ
మశ్వత్థం ప్రాహు రవ్యయమ్
ఛన్దాంసియ స్వపర్ణాణి
యస్తం వేద స వేదవిత్"


నూతన సంవత్సర శుభాకాంక్షలు



# ఉత్తమ చికిత్స

దురభ్యాసాలకు లోనై
దాంపత్య సుఖం అనుభవించలేనివారు
20 న. పై. స్టాంపుపంపి సంప్రదించండి.
డా॥ ఎ. పూర్ణచంద్రరావు
N. D. F. N. F. U. (Ceylon), R.A.M.P.
సెక్సు స్పెషలిస్టు

గవర్నరుపేట, (మ్యూజియంరోడ్డు) విజయవాడ-2



# సంక్రాంతి శుభాకాంక్షలు



22 క్యారెట్ల బంగారు కవరింగుల మా నయా-
-ఈ, ఆభరణములు క్రొత్త-
-డిజైన్లు అలంకరించుకొని-
-ని, మీరు ఆనందించండి!
అందానికిమన్నికకు, క్రొత్త-
-డిజైన్లకు పేరుగలవారు.

శ్రీపూర్ణా జ్యూయలరీ గోల్డ్ కవరింగ్
ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మచిలీపట్నం.2


.... .... .... .... ....

.... .... .... .... ....

పట్టాభిరామయ్య గుమాస్తాల వంశంలో, లోయర్ డివిజన్ జన్మ నక్షత్రంగా పుట్టేడు. వంశపారంపర్యంగా వచ్చిన గుమాస్తా వుద్యోగం. వొక చిన్నయిల్లూ ఆయన పిత్రార్జితాలు.

వంశోద్ధరణగ్గాను ముగ్గురు గుమస్తాలను, పెళ్ళికాని పిల్ల నొకదాన్ని సృష్టించాడాయన.

పట్టాభిరామయ్య వొకవిధంగా అవతార పురుషుడని చెప్పవచ్చు. ఆయన భారతభూమిలో బాధల్ని అనుభవించే నిమిత్తం జన్మించాడు. తనివితీరా అనుభవించాడు - యింకా అనుభవిస్తూనే వున్నాడు.

ఆయన పెద్ద పెద్ద బంగళాల్లోవుండ లేడు. అంటే వూపిరాడదని భయం. పదవులు, అధికారాలు అంటే అసలే గిట్టదు. ధనం దగ్గరుంటే వొళ్ళంతా గొంగళిపురుగు పాకినట్లుంటుంది. కారులో ప్రయాణం అంటేనే అలసట. రెండు మూడు అనుపాకాలతో భోజనం చేస్తే- ఆమాటకొస్తే కడుపునిండా రెండుపూటయి తిన్నా, హరాయించుకో లేడు. అందుకే ఆయన వీటికి చాలా దూరంగా వుంటాడు.


తాగుడలవాటు లేదు. జూదం చేత కాదు. ఒక విధంగా ఆయన సర్వసంగ పరిత్యాగి అని చెప్పవచ్చు. పిల్లల్ని పెద్దపెద్ద చదువులుచదివించి కలెక్టర్లను చెయ్యాలన్న కోరికల్లేవాయనకు. స్థలాలు కొందామని. యిళ్లు కట్టిద్దామన్న ఆలోచనలసలేలేవు. టెరిలిన్ షర్టులు, పేంట్లు మీద మోజులేదు. ఆఖరికి యింటికెవరైనా వస్తే కూర్చోటానికి కుర్చీలు కావాలన్న ఆలోచనకూడా లేదు.

ఆయనకి యీ ప్రపంచంలో ప్రేమ వున్నది వొకేవొక పదార్థం మీద ఆ పదార్థరూపమే చెట్టు. చెట్లుపెంచటం ఆయనకి పిచ్చి. పిల్లలకు జబ్బుచేసినా పట్టించుకోని ఆయన, చెట్లు కాస్త వాడిపోయినా, మొక్కలకి చీడపట్టినా గింజుకొనేవాడు- గిజగిజ లాడిపోయేవాడు.

నేరిగ్గా అయిదు సంవత్సరాల వయసులో ఆయన తన వనమహోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ చేశాడు. అప్పటికా యింటి ఆవరణలో వొకేవొక రావిచెట్టు వుండేది.

ఇల్లు చిన్నదే అయినా చుట్టూరా కావల్సినంత ఖాళీస్థలం వుంది. అయితే పట్టాభి తండ్రికి చెట్లుపెంపకం మీద వుత్సాహం లేదు. ఆయన జీవితమంతా వొకే కలవరింత– ప్రమోషన్ యింక్రిమెంట్లు, ఆఫీసు. ఫైలు, అంటూ ఉద్యోగంలో పైకిపాకి సంపాదించాలి కాని, పొట్లపాదులు, కాకర పాదులవల్ల యేమవుతుందనే వాడు.

ఎలా మొలిచిందోకాని. ఆ రావిచెట్టు మాత్రం చిన్నదైనా. లేలేత చిగుళ్ళతో పచ్చటి ఆకులతో ఆ యింటికి మకుటాయమానంగా శోభిస్తూ వుండేది. చిన్నతనంలో ఆ రావిచెట్టునీడనే ఆడుకొన్నాడు పట్టాభి. ఇంకా చిన్నతనంలో ఆ రావిచెట్టుకే గుడ్డవుయ్యాలకట్టి నిద్రబుచ్చేదిట వాళ్ళ అమ్మ. చల్లటినీడలో కమ్మటిగాలి తగులుంటే యెంత ఏడుపూ మానేసి నిద్రపోయే వొట్టి పట్టాభి. ఆడుకొనే వయసొచ్చాక పట్టాభే ఆచెట్టు కొమ్మలకు తాడుతో వుయ్యాలకట్టేడు




స్నేహితులతోపాటు హుషారుగా చల్లనీడలో వుయ్యాల లూగుతుంటే ఓహ్.... ఆకలిదప్పుల్నా మర్చిపోయేవాడు పట్టాభి.

ఆ చిన్నతనంలోనే పట్టాభి కెవరో చెప్పేరు– రావిచెట్టును అశ్వత్థవృక్షం అంటారని, అది పరమ పవిత్రమైన వృక్షమనీను. అశ్వత్థవృక్షం. వారిమూలముగా, బ్రహ్మశాఖలుగా, వేదములు పత్రములుగా కలదిట. కనుకనే ఆ వృక్షము అవ్యయమైనదన్నారు.

రావిచెట్టు భర్త వేపచెట్టని, రెండు కల్సివున్నచోట పవిత్రక్షేత్రమనీకూడా తెల్సుకొన్నాడు. రావిచెట్టు పక్కన వేపచెట్టును పెంచటం పుణ్యమని కూడా ఎవరో చెప్పారు.

వేపపండ్లు తిని, ఆగింజలను, రావిచెట్టుకు అల్లంతదూరంలో, పాదిచేసి పూడ్చిపెట్టి నీళ్ళుపోసేడు పట్టాభి– తన అయిదోయేటనే.

పట్టాభిచేసిన పాదులను చూచి తండ్రి అడిగాడో రోజు– 'ఏమిట్రా అవి?' అని.

"చెట్టు నాటేను నాన్నా–"

"ఏం చెట్టురా?"

"వేపచెట్టు–"

"ఛ– వెధవ వేపచెట్టెందుకురా కాయనిస్తుందా? పండునిస్తుందా?"

"నీడనిస్తుందిగా? తండ్రి యికనేం మాట్లాడలేకపోయాడు. ఆయన 'పిల్లవెధవలే' అనుకొని వెళుంటే పట్టాభే మళ్ళీచెప్పేడు– 'పుణ్యం కూడా వస్తుందిట నాన్నా–'

పట్టాభి నాటిన ఆచెట్టు క్రమంగా పెరిగి పెద్దదయింది, తండ్రి చనిపోయి, పట్టాభే యింటికి పెద్దయిన నాటికి, వేపచెట్టు, ప్రేయసీ ప్రియుల దాంపత్య జీవితంలా, రావిచెట్టుతో పెనవేసుకొనిపోయింది.

అప్పటికింకా, ప్రభుత్వం వనమహోత్సవ వుద్యమాన్ని ప్రారంభించలేదు. అయితేనేం? పట్టాభి యింటి ఆవరణలో వొక్కగజం వృధాగా లేదు. దొడ్లో జామచెట్టు. బాదంచెట్టుతోపాటు, రకరకాల కూరగాయల పాదులు, ముందువైపు సపోటాచెట్టు. రకరకాల పూల మొక్కలు ఓ చిన్నతోట, ఆ తోట మధ్యలో యిల్లు .... అలామారిందా యింటి వాతావరణం.

పట్టాభి వుద్యోగ జీవితంలో ప్రగతి యేమాత్రం లేకపోయింది. అయితే ఆయన నాటిన ప్రతిచెట్టు పుష్పించి ఫలించింది. నిస్సారమైన ఆయన జీవితానికి అదొక్కటె తృప్తి.

ఆఫీసుకు పోయేదాకా, ఆయన ఆ చెట్లమధ్యనే వాటికి సేవచేస్తూ గడిపేవాడు. ఆఫీసులో సేవ అయ్యాక. తిరిగి సాయంకాలం మొక్కల సేవ.

ఇంటికి వచ్చిన స్నేహితులకు ఆతిధ్యం– కాఫీ టిఫిన్‌లతో కాదు. అశ్వత్థ వృక్షచ్ఛాయల్లో, చాపలమీద కూర్చోపెట్టి వేపచెట్టు వింజామరలు వీస్తుండగా, అప్పటికప్పుడు కోసిన జామపండ్లు.... మాగిన సపోటాలు పెట్టేవాడు.

అయితే యీ ఆతిధ్యంలోని ఆరోగ్యాన్ని, మంచి హృదయాన్ని గుర్తించేవారెంతమంది? కుర్చీల్లో కూర్చోపెట్టి ఎలెక్ట్రిక్‌ఫేను పెట్టి, వేడివేడి కాఫీ పోస్తే సంతోషించే విర్రీవ్యులు, ఆ పట్టాభి ఆతిధ్యాన్ని హర్షించలేదు. ఎగతాళిగా సపోటాపండు అని, 'జామపండు అని ఆయన్ని పిలవటం సాగించారు. క్రమంగా ఆయనపేర్లు అదే అయ్యాయి.

పట్టాభి పేరుమార్పుకు బాధలుపడలేదు కాగా సంతోషించాడేమో? ఏమైనా ఆతిధ్యపు పద్ధతి మాత్రం మారలేదు.

అమావాస్య సోమవారం వస్తే ఆ యింటికి పండుగ శోభే. ముత్తయిదువులకదో పవిత్రదినం. అమావాస్య సోమవారం నోమునోచే స్త్రీలు. రావిచెట్టుకు పూజలుచేసి మాంగల్యాన్ని ప్రసాదింపుమని మొక్కుకొంటారు.

రావిచెట్టు. వేపచెట్టు కల్సివున్న ప్రదేశం ఆనాడు మహాక్షేత్రమే?

పట్టాభి చిన్నతనంలో ఆ వూళ్ళో వాళ్ళు, ఆ యింట్లోని రావిచెట్టుపక్కన వేపమండ పాతుకొని, వ్రతాన్ని చేసుకొనేవారు. వ్రతాన్నిచేసే ప్రతిస్త్రీ, వ్రతంసంఖ్యను పట్టి. చెట్టుచుట్టూ అన్నిసార్లు ప్రదక్షిణాలుచేసి, ఏదో వస్తువును ప్రతి ప్రదక్షిణలో వొక్కొక్కటి చొప్పున సమర్పిస్తారు. లడ్డులు—గారెలు పండ్లు, కానులు, అణాలు, ఆరోజు పిల్లలకు తాయిలాల పండుగ.

వేపచెట్టు మొలకెత్తటంతో స్త్రీలంతా సంతోషించారు. 'నాతండ్రే ఎంత మంచి బుద్ధి పుట్టిందో? ఎంతపుణ్యమో?' అంటూ పొగిడారు పట్టాభిని వేపచెట్టు పెరిగి పెద్దదయ్యాక రోహిణి కార్తెలోకూడా ఆ యిల్లు చల్లగా వుండేది. తిన్నా తినకపోయినా, ఆచెట్ల క్రింద చాపవేసుకొని పడుకొంటేచాలు ప్రాణానికీ హాయిగావుండేది. ఆఫీసులో ఎన్ని చీవాట్లుతిన్నా, ఎంతబాధపడ్డా, యింట్లో బియ్యం లేకపోయినా, నీడన చేరితేచాలు— పులకరించి శాంతినిచ్చేది పట్టాభికి.

"చెట్లను కొట్టివేయకూడదు—చెట్లను విరివిగా పెంచాలి" అని ప్రభుత్వం వనమహోత్సవ వుద్యమాన్ని ప్రారంభించినప్పుడు పట్టాభి ఎంత సంతోషించాడో? అయితే అదెంతసేపు? నినాదాలకు, చేతలకు సంబంధంలేదని తెల్సుకొని విచారించాడు. కాకపోతే వనమహోత్సవాల ప్రాధాన్యతనుగురించి వొకవైపు వుపన్యాసాలిస్తూనే, రెండోవైపు చెట్లు కొట్టేస్తుంటే వూరుకొంటారా పెద్దలు?.... క్రమంగా ఆ వుత్సవం వొసాంవత్సరీకంగా తయారయింది. సాంవత్సరీకం నాడు వుపన్యాసాలివ్వటం— రేడియోలో వుద్బోధలు చేయటం, వో మొక్కను నాటటం.... ఆమొక్క యేమైందో మరునాటినుంచి చూడకపోవటం అంతా వొకఫార్సు— కన్నీళ్ళు తుడిచేతంతు.

ఎవరైనా పెరిగినచెట్టును కొట్టివేస్తుంటే పట్టాభి హృదయం కలుక్కుమనేది.

పట్టాభి వుండేపేట రోడ్డుపక్కన చల్లని, చక్కటి చెట్లువుండేవి. చెట్ల మధ్యన సిమెంటురోడ్డు చూడటానికి నయనానందంగా వుండేది వాతావరణం.

రోడ్డు వెడల్పుచేయ్యటానికి చెట్లను కొట్టేశారు. రోడ్డుబోసి పోయింది. పట్టాభి హృదయం భోరుమని యేడ్చింది పోనీ రోడ్డన్నా వెడల్పయిందిలే అని అనుకొందామనుకొంటే— వర్షాకాలం వస్తే వెడల్పుచేసినచోట రోడ్డు కన్పించదు— ఆ ప్రదేశంలో చిన్నచిన్న సరస్సులు!

వనమహోత్సవాలొకవైపు — రోడ్లు వెడల్పు చేయటాలు వొకవైపు— యీ రెంటికీ ఘర్షణ. మధ్యన ప్రాణాన్ని పోగొట్టుకొంటున్నవి చెట్లు!

అయినా చెట్లూ ప్రాణంవున్న జీవులేననీ, వాటికీ బాధపడేగుణం వుందనీ యీ మనుష్యుల కెందుకు తెలియదో? స్వార్థమా? అజ్ఞానమా? తను ఎండి,


మా ఖాతాదారులకు, సంక్రాంతి శుభాకాంక్షలు

# నేషనల్ హౌజైరీస్



హైక్లాస్ హౌజైరీ మ్యానుఫ్యాక్చరరీస్

తిరుపూరు-2

మ్యానుఫాక్చరరీస్:

(ఫైన్ బనియన్సు,) లవ్ ఇన్ టోక్యో, హాంగ్ కాంగ్,

న్యూమరాకు, యింగ్లీషు, జపాన్, న్యూమరాకు కట్ డ్రాయర్లు

పై ఉత్పహరించిన మంచిరకముల బనియన్లు సరసమైన

ధరలకు సరఫరా చేయు ఏకైక సంస్థ

స్టాకిస్టు:

## శ్రీ సారధి బనియన్ స్టోర్సు

వస్త్రలత నెం. 161 విజయవాడ-1

తనసీడకింది కొచ్చిన ప్రాణులకు తమ్మటి చల్లదనాన్ని ప్రసాదించే చెట్ల పట్ల మనుష్యలింత నిర్దాక్షిణ్యంగా ఎలా వుండగలరు?.... అలా సాగుతుండేవి పట్టాభి ఆలోచనలు.

అయితే! అన్నీ అనుకొన్నట్లుసాగవు. కూతురు పెళ్ళికెదిగి రావటంతో కొత్త సమస్య యెదురైంది. కొడుకులకు గుమాస్తా చదువులు యెలాగో లాగు చెప్పించాడుకాని, కూతురుపెళ్ళిచేయటం యెలాగో తోచలేదాయనకు.

ఇల్లుతప్ప పైసా ఆస్తిలేదు. సంపాదించింది తిండికే అంతంతమాత్రం.

ఎవరో అన్నారు యిల్లు అమ్మమని చివుక్కుమంది మనసు. ఇల్లు పోతున్నందుక్కాదాయనబాధ-ఆయింటి వాతావరణాన్ని, బిడ్డల్లాంటి చెట్లనూ వదల్లేక.

మమకారాన్ని పరిస్థితులే జయించాయి చివరికి!

ఇల్లు అమ్మి కన్యాదాత కాగలిగాడు పట్టాభి!

తాతలు కట్టించిన ఆయింటిని తాను పెంచిన చెట్లనువదిలి పోయేరోజు పట్టాభి హృదయం ఎంత శోకించిందో? కాళ్ళు బయటికి కదలటానికి నిరాకరించాయి.

"బాబూ .... నాదో కోరిక-" అన్నాడు యింటి కొత్త యజమాని చేతులుపట్టుకొని.

కొత్త యజమానిపేరు రాఘవయ్య ఆయన కంట్రాక్టరు. డబ్బును సంపాదించటానికే ఆయన యీదేశంలో అవతారం యెత్తాడా అన్నట్లు సంపాదిస్తాడు డబ్బును. సంపాదించేవాడి కెన్నో మార్గాలు. అన్ని మార్గాలు రాఘవయ్యకు తెలుసు. కాగా ఆయనే స్వయంగా కొన్ని కొత్త మార్గాలనుకూడా కనిపెట్టేడు పరిశోధనలుచేసి!

"ఏమిటి?" అన్నట్లు చూచాడు రాఘవయ్య పట్టాభివైపు.


"నాకు చెట్లంటేప్రీతి, యీ చెట్లన్నింటినీ, నేనే నా చేతులతో పెంచాను. దయచేసి జాగ్రత్తగా చూచుకోమని కోరుతున్నా-"

రాఘవయ్య నవ్వేదదోవిధంగా కాస్సేపుండి- 'ఆల్‌రైట్ - అలాగే చూద్దాం' అని గడియారం చూచుకొన్నాడు. అంటే యిక పదమన్న అర్థం గ్రహించిన పట్టాభి యివతలకి వచ్చేడు.

స్వంతయింటిని పోగొట్టుకున్న పట్టాభికి. పక్కయింట్లోనే అద్దెకు భాగం దొరికింది. అది 'అదృష్టం'గా భావించాడాయన అద్దె యింట్లోనుంచి చూస్తూ సొంతయింట్లోని పెరటాడం కన్పిస్తుంది. రావిచెట్టు. వేపచెట్టు గాలికూడా ఆ యింట్లోకి సమృద్ధిగా వస్తుంది. తనకింకా ఆచెట్టుగాలి పీల్చేయోగం ముందనుకొని సంతోషించాడు. ఏమో, అదృష్టముంటే ఆ చెట్టుకొమ్మలు అద్దెయింటి వైపే విస్తరించవచ్చు. అప్పుడు నీడనుకూడా అనుభవించవచ్చు.

అయితే యీ ఆశలను. నెల తిరిగే లోగానే మొదటిదెబ్బ తగిలింది. పాత యిల్లు నేలమట్టమయింది ముందు, తన తాతలుకట్టిన యిల్లు తన కళ్ళయెదుటే కూలిపోతున్న చూచి భరించగలిగాడు పట్టాభి రామయ్య, 'తాతలు దంచ్రులే పోయారు. యీ యిల్లేం శాశ్వతం-' అని వేదాంతపరంగా సర్దిచెప్పుకొన్నాడు మనసుకు.

ఇల్లు నేలమట్టమయిన నాలుగురోజుల్లోనే, ముందరపెరట్లోపూల మొక్కలు వాడిపోయాయి. ఆ తర్వాత బొప్పాయిచెట్టు పదిరోజులో ఆ యింటి వెనుకటి కళేపోయింది. రావిచెట్టు, వేపచెట్టు మినహాయించి అన్ని చెట్లు, పాదులు అంతమయ్యాయి. వాటిస్థానంలో యినపచువ్వల్తో పెద్ద భవనానికి పునాదు



## తర్వాత చెబుతాన్లే

విన్‌స్టన్ చర్చిల్ తన ప్రేమించి కుక్కపిల్ల రూఫస్‌ను ఒళ్ళో కూర్చోపెట్టుకుని టెలివిజన్‌లో 'ఆలివర్ ట్విస్ట్' చిత్రం చూస్తున్నాడు. కుక్కపిల్ల కూడా శ్రద్ధగా చూస్తోంది. బిల్‌స్కయస్ కుక్కను నీళ్ళలో ముంచివేసే సీను వచ్చినపుడు చర్చిల్ రూఫస్ కళ్ళుమూసి "ఇది నువ్వు చూడకు తర్వాత చెబుతానులే" అన్నాడు.

తేస్తున్నాయి:

చూస్తూ వూరుకోలేక పోయాడు పట్టాభి. రాఘవయ్యవద్దకెళ్లేడు

'నాకిచ్చినమాట మర్చిపోయినట్లున్నారు?'

'జ్ఞాపకం వుంది' అన్నట్లు తలవూపేడు రాఘవయ్య.

"వెనక యీ యిల్లు ఫలపుష్పాలతో కళకళ లాడుతూ వుండేది. ఇప్పుడు చూడండి యిల్లు—"

"ఎంత పిచ్చివారండి మీరు?" అన్నట్లు పట్టాభిని చూచి నవ్వేడు రాఘవయ్య. ఆ తర్వాత రాజకీయ నాయకుడి ఉపన్యాసంలా ప్రారంభించాడు. —"చూడండి పట్టాభిరామయ్యగారూ. మన దేశంలో జనాభా సమస్య పెరిగిపోతోంది రోజురోజుకీ. అవునంటారా? పెరుగుతున్న జనాభాకి తల దాచుకోటానికి యిళ్లు కట్టడం మనధర్మం. మీకు తెలీనిదేముంది? గృహనిర్మాణం యీనాటి ముఖ్యసమస్యల్లో వొకటి. ఈ సమస్యను పరిష్కరించటానికి యధాశక్తి సహాయం చెయ్యటం ప్రతి దేశభక్తుడి కర్తవ్యం కాదంటారా?

పట్టాభిరామయ్య వెర్రివాడిలా ఆయన వైపు చూచాడు.

"పండ్లు, కాయలదేముందండీ? అవి బజార్లో కొనుక్కు తింటూనే వున్నాంగా? ఊరికి యింత సెంటర్లో యిల్లు కత్తే ఎందరికి వుపయోగం? ప్రజోపకరంగా వుంటుందనే యీ పాత యిల్లు పడగొట్టించి కొత్త బిల్డింగు కట్టిస్తున్నా. ఈ రూపంలోనైనా ప్రజలకింత సేవ చేద్దామని నా ఉద్దేశ్యం—"

"కాదు. ఇలా మాటలు చెప్తూ లక్షలు సంపాదించాలని మీ ఆశ" కసిగా అనుకొన్నాడు పట్టాభి.

"ఆ రెండు చెట్లూ అప్పటికే వుంచానుగా! చూద్దాంలెండి—"

చూస్తుండగానే పెద్దమేడ లేచిందా ఆవరణలో. అద్దెలకివ్వటానిగ్గాను చిన్న చిన్న భాగాలుగా యిళ్ళు వెలిశాయి చుట్టూతా. వెనుక కూరగాయచెట్లు, పూలమొక్కలు, తలలూపుతూ అందంగా నాట్యం చేసిన చోట—యిప్పుడు గుమాస్తాలు, వారి భార్యా పిల్లలతో భారంగా బ్రతుకు లీడుస్తున్నారు. మేడలో కంట్రాక్టరుగారు కాపురం. సమానత్వం, సహజీవనం (అంటే గొప్ప, బీద) ఆ యింట్లో పెద్దపీఠ మేసుకొని కూర్చున్నాయి!

ఎవరోఅన్నారు పట్టాభితో—"నువ్వు అక్కడే వో పోర్షన్‌లో వుండకూడదా? అని బల్లెంతో పొడిచినట్లయింది. పచ్చగా మెరిసిపోయిన యిల్లు, ప్రశాంతంగా వుండే యిల్లు—ఎర్రటి దీపాలకు,


సంక్రాంతి శుభాకాంక్షలతో

ఏ సమయమైనా, ఏ స్థలమునైనా, ఏ సందర్భములోనైనా సరే

APSARA KHATAU VOILES

ఖటావ్ వాయిల్స్‌లో

మీరు మరీ అందంగా కనిపిస్తారు

నేడే సకుటుంబముగా సందర్శించండి

మా

అప్సర షోరూమ్

పో. బా. నెం. 5368 : : ఆంధ్రా బ్యాంకు ఎదుట

గవర్నరు పేట, విజయవాడ-2

ఏడ్పులకు, ఆకలికి, గొంతు విలయమయింది. ఎన్నో ప్రాణాలు సజీవంగా సమాధి చేయబడ్డ శ్మశానంలాంటి ఆ సకలంలో తనుండటమా?.... "వద్దు భగవంతుడా నాకా శిక్ష వద్దు. నన్నిలాగా ఆ పవిత్రమైన జంటవృక్షాలను చూస్తూ కాలం వెళ్ళబుచ్చుకోనియ్" అని కన్నీళ్ళతో భగవంతుణ్ణి వేడుకొన్నాడు.

ప్రొద్దున్నే లేచి, ఆ జంటవృక్షాల వెనుక ఉదయిస్తున్న భానుణ్ణి చూడటం. ఆ భానుడికి, వృక్షాలకు నమస్కరించటం.... ఆ తర్వాత మిగతా పనులు.... పట్టాభిరామయ్య దినచర్య అయింది.

కాలం యధాప్రకారం నడుస్తున్నట్లే కనిపిస్తోంది.

.... .... .... .... .... ....

.... .... .... .... .... ....

గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

"మామగారూ .... భోజనాని లేవరూ?"

పట్టాభిరామయ్య కళ్ళు తెరిచాడు. కోడలివైపు చూశాడు. "ఇక ఆ అశ్వత్థ వృక్షానికి నమస్కరించే యోగంలేదు. తన కాలం తీర్చుకొని పుణ్యాత్మురాలులా, సుమంగళిలా వెళ్ళిపోయింది" అనుకొన్నాడు.

బాధ కాస్త నిమ్మళించినట్లే తోచింది.

లేచి కిటికీ తలుపులు తెరవబోయి, చెయ్యి వెనక్కి తీసికొన్నాడు, "ఆ పాపాన్ని చూడటం ఎందుకు?" అనుకొంటూ.

ఆ సాయంకాలానికి రావిచెట్టు వున్న చోట, రావిపుల్లకూడా మిగలదని ఆయనకు తెల్సు!

.... .... .... .... .... .... ....

.... .... .... .... .... ....

.... .... .... .... ....

రిటైరయ్యాక పట్టాభిరామయ్యకు పగలంతా కూడా తీరికే. తోడేవుంటే పని చేసుకోడానికి కావల్సిన వుత్సాహం, ఓపికా వున్నాయి. లేనిదల్లా అవసరమైన వ్యవధే!....యిల్లూ, వుద్యోగం వున్నప్పుడూ తనసేవకు వ్యవధి లేదని బాధపడేవాడు. ఇప్పుడు కావల్సినంత తీరిక వున్నప్పుడు....ఏమిటో తల్చుకొంటే ఆయన మనసు వేపాకులా వూగిపోయేది.

వెనుక జంటవృక్షాలను చూస్తూ, గాలికి కొమ్మల కదలికనూ, ఆ కదలికలో ఆ దంపతుల సరాగాన్ని గమనిస్తూ, కాలం గడిపేవాడు. ఇప్పుడు జంట విడిపోయింది. భార్య భర్తను వదిలిపోయింది.

తన జీవితమూ అంతే. భార్య పోయింది. కొడుకులు గుమాస్తాలయ్యారు. ఒక్కడు మినహా ఆ మిగతా యిద్దరూ తలా ఓ మూలకు వెళ్ళేరు. కూతురు మరో మూల — మరో గుమాస్తాతో. ఇల్లు పోయింది. చేతులారా పెంచిన చెట్లమ, తన కళ్ళెదుటే


ఫోన్ నెం. 6646

శ్రీ జయశ్రీ ఎంటర్ ప్రైసెస్

(రిజిష్టర్డు ఆఫీసు)

గాంధీ నగర్ : : విజయవాడ-3

రాజ్ దూత్ మోటార్ సైకిల్స్

ఈజీ యిన్ స్టాల్ మెంటు స్కీము!

నెల 1 కి రు. 200/-లు చొప్పున 24 నెలలు కట్టవలెను.
ప్రతి నెలా 1 కలువు వుండును. కలువులో గెలుపొందిన వారు మిగిలిన వాయిదాలు కట్టనవుసరంలేదు.
రాజ్ దూత్ మోటార్ సైకిల్ ముందుగా కావలసినవారు మొదటినెల దాటినతరువాత రు 1000/-లు అడ్వాన్సు కట్టినచో సైకిల్ యివ్వబడును.
★ ధరతేడా యిచ్చినవారికి "జావా" సైకిల్ యివ్వబడును.
—త్వరలో మా కలువు తేదీ ప్రకటింపబడును—
పేపరు పబ్లికేషన్ కూడా ఇవ్వబడును.

ఇట్లు, శ్రీ జయశ్రీ ఎంటర్ ప్రైసెస్,



మా ఖాతాదార్లకు సంక్రాంతి శుభాకాంక్షలు

జయలక్ష్మి ఫ్యాన్సీ స్టోర్సు

ఏలూరు రోడ్డు : : హనుమాన్ జంక్షన్

మా వద్ద గ్లాస్ వేర్, ఎనామిల్ వేర్ అన్ని రకముల ఫ్యాన్సీ సామాన్లు సరసమైన ధరలకు దొరకును.

ధ్వంసం చేశారు. "ఏమిటో బతుకు!"

ఆ రోజు యధాప్రకారం నిద్రలేచి, వేపచెట్టును చూచుకొని, సూర్యభగవానుడికి నమస్కరించుకొని, కాలకృత్యాలు తీర్చుకోటానికి పోయాడు. అన్నీ తీర్చుకొని గదిలోకొచ్చి కుర్చీలోకూర్చుంటూ, ఎదురుగ్గా కన్పించిన దృశ్యాన్ని చూచి చకితుడయ్యాడు!

కర్నాటక సంగీతానికి తల వూపే రసజ్ఞుడిలా గాలికి వేపచెట్టు తల లూపుతోంది ఆనందంగా. సినిమా సంగీతానికి చిందులేసే అజ్ఞానుల్లా ఆ వేపచెట్టు నీడన పదిమంది పిచ్చుకతుల్లాంటి గొడ్డళ్ళతో నిలబడి, రాఘవయ్య ఏదో చెప్తుంటే తలలూపుతున్నారు.

మరోసారి పట్టాభిరామయ్య గుండె 'గుభే'లు మంది. కాళ్ళు ఆ యింటి వైపు నడిచాయి.

అప్పటికే కొందరు చెట్టునెక్కారు-

"రాఘవయ్యగారూ .... రాఘవయ్య గారూ...." అని అరుస్తూ పరుగెత్తుకొస్తున్న పట్టాభిరామయ్యను చూచి ఎత్తిన గొడ్డళ్ళు అలాగే ఆగిపోయాయి.

"చివరికి....చివరికి వృక్షాన్నికూడా"

ఆయన నవ్వి చెట్టుపైకి చూస్తూ "ఊ.... ఊ" అన్నాడు.

అంతే....అందరికీ నీడ నివ్వటానికి చూచుకొనివున్న ఆ వృక్షం బాహువులపై 'ఠపీ ఠపీ' మని దెబ్బలు. చెట్టు కొమ్మల్లో రెమ్మల చాటున గూళ్ళు కట్టుకొనివున్న కాకులు 'కావ్ కావ్' మంటూ ఒక్కసారిగా లేచాయి! రెక్కలు విప్పలేని పిల్లలు గూళ్ళల్లోనే వుండిపోయాయి. చెట్టు చుటూ తిరుగుతూ కాకులు 'కావుకావు' మంటూ హృదయ విదారంగా అరుస్తున్నాయి.

పట్టాభి హృదయం ఏడ్చి ఏడ్చి ఎర్రనయింది. మండసాగింది.

"ఇది ధర్మంకాదు రాఘవయ్యగారూ మిగిలిన ఆ ఒక్క చెట్టును కూడా యిలా కొట్టివేయటం ధర్మంకాదు మీకు" తీక్షణంగానే అన్నాడు.

రాఘవయ్య ఆయనవైపు పిచ్చి కుక్కను చూచినట్టు చూచాడు. అంతలోనే మనసు మార్చుకొని నవ్వేడు. ఆ తర్వాత వేదాంతధోరణిలో అన్నాడు-

"పట్టాభిరామయ్యగారూ .... ఆవేశ పడకండి. మీరు నాకు యిల్లును అమ్మినట్లే. ఆ చెట్టును నేను మరొకరికేనాడో అమ్మేశాను."

డబ్బుకోసం చెట్టును అమ్మేశాడన్నమాట! ఆ కొన్నవాడు కట్టెలకోసం చెట్టును కొట్టున్నాడేమో! పట్టాభిరామయ్య హృదయంలో మంట మరింత యెక్కువయింది.

"చెట్టునుకొన్న పెద్దమనిషిని కొట్ట వేయవద్దని చెప్పటానికి మనకేం అధికారంవుందో చెప్పండి మీరే! రాఘవయ్య మాటల్లో 'మీరెవరు' అడగటానికన్న ధ్వనిచ్చింది.

నిజమే! తనకేం అధికారంవుంది కాదనటానికి! ఇల్లు అమ్మి డబ్బు తీసికొన్ననాడే తన కా అధికారంపోయింది.




సాయిడైమండ్‌హాల్



రాంగోపాల్ వీధి

విజయవాడ-1

మా వద్ద రాయల్ డైమండ్సు, రియల్ రాయల్ డైమండ్సు, సాయిస్పెషల్, సాయిరాయల్స్, సాయి ఆర్ట్సుడైమండ్సు వగైరా నాణ్యతను గ్యారంటీ యైనవి. సరసమైన ధరలకు లభించును. మరియు మంచి ముత్యములు, మంచి పగడములు పనివారికి కావలసిన పరికరములు హోల్‌సేల్‌గాను, రిటైలుగాను నాణ్యమైనవి దొరుకును. గాన తమరు ఒకసారి మా సాయిడైమండ్ హాలును తప్పక దయచేయండి

తనకూ ఆ వృక్షాలకువున్న అనుబంధమేమిటో తెల్సికోవల్సిన అవసరం వాళ్ళకేముంది? అలా అడగటానికి తనకున్న హక్కేమిటో చెప్తేమటుకు వాళ్ళర్థం చేసుకొంటారన్న దాఖలా ఏది ?

'నిజమే రాఘవయ్యగారూ. అయన్ని అడగలేం?కాని మీరెలా అమ్మేరు?యిల్లు కొనేవాడు నాకేం మాటయిచ్చారు మీరు?' విసిరాడు.

రాఘవయ్య 'తేనెపూసిన కత్తి త్వం'లో తేనెపోయింది. కత్తేమిగిలింది, 'లక్ష మాటలిస్తామయ్యా. అవన్నీ చేతనైతే పాటిస్తాం. కాని రూలేమన్నా వుందా? నా కవసరంవచ్చింది డబ్బుతో—అమ్మేశాను. నువ్వడగటం మర్యాదా? మర్యాదవిచ్చి మాట్లాడుతున్నాడుగదా అని నెత్తికెక్కకు. వెళ్ళు వెళ్ళు....' అన్నాడు.

కాని పట్టాభిరామయ్య వెళ్ళలేదు —

పైకి యెక్కిన పేనవాళ్ళ పనివాళ్ళు చేసుకొంటున్నారు. గొడ్డళ్ళతో చెట్టును బాదుతున్న చప్పుడు కొందరు కొమ్మలకు మోకు లు కట్టి లాగుతున్నారు. పచ్చనిచెట్టు నరుముల్ని విరగ్గొడుతున్నారు—గోమాత గొంతులుకోసే కసాయిల్లా. ఇక ఆ భీభత్సకర దృశ్యాన్ని పైశాచిక కృత్యాన్ని చూడలేకపోయాడు పట్టాభిరామయ్య —

'రాఘవయ్యా .... నువ్వు మనిషివి కాదు. పశువ్వి, రాక్షసుడివి. పచ్చటి చెట్లను నాశనంచేశావ్. పండంటి వాతావరణాన్ని పాడుచేశావ్. మనుష్యులను చంపితేనేకాదు రాఘవయ్యా హత్య అయ్యేది—పచ్చటి చెట్లను నాశనంచేసే వాళ్ళుకూడా హంతకులే. ఇన్ని నిండు ప్రాణాలను, ధనంకోసం, సుఖంకోసం, నిలువునా నాశనంచేసిన నీపాపం వూరికే పోదు. ఇంతకింత అనుభవిస్తావు — శపిస్తున్న ఋషిలా,ఆక్రోశంతో ఆవేశంతో అనేసి యింటికి వెళ్ళిపోయాడు పట్టాభిరామయ్య.

పట్టాభిరామయ్య గదికిటికీ మూతపడింది. ఆయన హృదయమూ మూతపడింది, ఆయన అంతరాత్మ తీరని వ్యథతో ముక్కలౌతోంది. కుప్పగా కూలిపోయాడు మంచంమీద !

ఆ వేపచెట్టు తనకన్న అయిదేళ్ళు చిన్న, తనతోపాటే పెరిగింది. తను జీవితంలో ఎవ్వరికీ వుపయోగపడలేకపోయాడు. దాదాపు యాభైఆరేళ్ళ జీవితకాలంలో వొక్క మంచికార్యాన్ని చేయలేకపోయాడు, కానీ ఆ చెట్టు?....కాస్త పెద్దదయిన దగ్గరినుంచి పరులకోసం తన సుఖాన్ని పంచిపెట్టింది. తను ఎండలో నిలబడి, తన క్రిందికొచ్చిన వాళ్ళకు నీడనిచ్చింది. ప్రచండ మారుతాన్ని తను ఎదుర్కొంది—ఆ అఘాతాలను అనుభవించింది. పక్కనున్న వాళ్ళకుమాత్రం చల్లగాలినే అందించింది. ఎన్నో పక్షులకు ఆశ్రయాన్నిచ్చింది—తనుమాత్రం యే ఆశ్రయాన్ని ఆశించలేదు.

అలాంటి ఆ వేపవృక్షం తన కళ్ళముందే బలవంతంగా హత్య చేయబడ్తోంది.

తను ఆవృక్షం—ఆ వృక్షమే తను !

అయినా తనునాటిన ఆ వృక్షానికి వచ్చిన ఆపదను తప్పించలేదు. మానసిక సంక్షోభంవల్ల తనకురానున్న ఆపదను గుర్తించలేడు.

'ఫెళఫెళ'మని చప్పుడుచేస్తూ, అవతల కొమ్మవిరిగిపోయింది. పట్టాభిచెయ్యి వొకటిపడిపోయింది. రెండోకొమ్మ.... రెండోచెయ్యి....మరోకొమ్మ .... కాలు యింకోకొమ్మ....యింకోకాలు ....

సాయంకాలానికి వేపవృక్షం మొదలంటానరకబడింది. విరిగిన కొమ్మలు యెత్తుగా గుట్టవేశారు.

పొద్దునకూలిన పట్టాభితిరిగి తేరుకోలేదు. మొదలంటా నరికిన వృక్షంలా మంచంలో పడివున్నాడు. చుట్టూతా అయినవారు, కానివారుకూడా చేరేరు.


గ్రామ్స్ : క్రిస్టల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఫోన్స్ : వర్క్సు : 8429
ఆఫీసు : 4157

# శక్తి ఇంజనీరింగ్ కంపెనీ

ఎ. సి. యస్. ఆర్., ఎ. ఎ. కండక్టర్సు మరియు లైన్ పరికరముల ఉత్పత్తిదారులు.

★ ★ ★

# జ్యోతి లాంప్ వర్క్సు

జి. యల్. యస్. మరియు స్న్యాప్ కాప్ లాంప్‌లు

ఇండ్లకు, బజారు దీపములకు ఉపయోగించే బల్బులు తయారు చేయబడును.

చిరునామా : 27-6-80/2, ప్రకాశం రోడ్, : : విజయవాడ-2

# మందహాసం

కె. రఘురామం

"ఏమేవ్ ! నిన్న రాత్రి కలొచ్చింది నాకు. లాటరీలో లక్ష రూపాయలు వచ్చాయిట. ఇంతలో మెలకువ వచ్చేసింది" అన్నాడు డాడీ.

★ "మీరెప్పుడూ ఇంతే. ఒక్క పనీ పూర్తిగా చెయ్యరు కదా ! ఆ లక్ష రూపాయలూ బేంకులో వేసుకొనే దాకా ఆగరుటండీ" అంది మమ్మీ సాధింపుగా.

★ మేము ఒకసారి యన్. సి. సి. కేంప్ నుంచి 'ట్రక్'లో తిరిగి వస్తుంటే దార్లో రెండు గాడిదలని తోలుకుంటూ వస్తున్న పదిహేనేళ్ళ కుర్రాడు కనబడ్డాడు. వాడిని వేళాకోళం చెయ్యాలనిపించింది మా సార్జంట్‌కి. ట్రక్‌ని ఆపించి.

"ఏమోయ్! అవి రెండూ నీ సోదరులా?" అని అడిగాడు.

"అవునండి ! అవి తప్పించుకుపోయి యన్. సి. సి. లో చేరతాయేమోనని భయంతో ఇంటికి తోలుకుపోతున్నాను." అన్నాడు ఆ కుర్రాడు. (కాదు. సిసింద్రీ)

★ అమెరికాలో కమ్యూనిజం అంటే ఇష్టంలేదని ఎలా చెప్పగలడో వివరిస్తున్నాడు ఒక అమెరికన్

"మా దేశంలో 'శ్రామికులారా లేవండి' అన్న నినాదం వినగానే కాఫీ తాగడానికి టైమయిందనుకొంటారు మా వాళ్లు."

★ అది ఆ సినీమాలోకెల్లా భయంకరమైన సీను :-

సర్కస్ ట్రూప్‌లో సింహాలు తప్పించుకొని చూడడానికి వచ్చిన జనంమీద పడ్డాయి. వాళ్ళనందరినీ వరసపెట్టి స్వాహా చేస్తూంటాయి.

ఉన్నట్టుండి సినీమా చూస్తున్న ఓ కుర్రాడు ఏడవటం ప్రారంభించాడు కుర్రాడు ఈ భయంకర దృశ్యాన్ని చూడలేక పోయాడని పక్కనున్న వాళ్ళంతా వాడిని ఓదార్చబోయారు. ఆ కుర్రాడు వాళ్ళమ్మతో అన్నాడు కదా :

"చూశావమ్మా! ఆ చివ్వరున్న సింహానికి తినడానికి ఒక్క మనిషీ దొరకటంలేదు పాపం." అని.

పాపంలా రాత్రివచ్చి పరుగెత్తి పారిపోయింది-

తెల్లవారింది. పాపాన్ని చూడలేని సూర్యుడు మబ్బులవెనకే ఎక్కడో వుండిపోయాడు.

రాఘవయ్య పేవ మిగిలివున్న చెట్టుపైనపడింది-

ఆరోజు వనమహోత్సవం కాబోలు- రేడియోలో ఎవరో చెట్ల ప్రాశస్త్యాన్ని గురించి. అవసరాన్ని గురించి ప్రసంగిస్తున్నాడు.

పట్టాభిరామయ్య కొడుకు డాక్టరును పిలిపించాడు. పరీక్షచేసి ఆయనేదో ఇన్‌జక్షన్ యివ్వబోయాడు.

పట్టాభిరామయ్య కళ్ళు తెర్చాడు. వాటిలోనుంచి వెచ్చటినీళ్ళు చిమ్మేయి.

జాలి, నిరాశ, నిస్పృహలతో కూడినట్లు మెల్లగా నవ్వేడు. అంతే.... ఆ నవ్వు అలాగేవుంది ఆయన మొహంలో ఆయన కళ్ళు మూతలుపడ్డాయి.

సరిగ్గా అదేసమయానికి వేపవృక్షం వేరుతోసహా నరికివేయబడింది. పళ్ళు తోముకోటానికి వేపపుల్లకోసం కొమ్మలు గుట్టదగ్గరికి వెళ్ళేడు రాఘవయ్య. వేపపుల్ల విరుచుకొని, నోట్లో పెట్టుకొని "అమ్మా" అంటూ విరుచుకొని పడిపోయాడు!

వనమహోత్సవాన్ని గూర్చిన ప్రసంగం సాగుతూనేవుంది! ★